# హెచ్ఎంపీవీ(కొత్తవైరస్)పై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తత

**సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్**

**ఇప్పటి వరకూ ఎటువంటి అనుమానిత కేసులు నమోదు కాలేదన్న అధికారులు**

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** దేశంలో హెచ్ఎంపీవీ (వైరస్) కేసులు వెలుగు చూడటంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ పూర్తి అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో హెచ్ఎంపీవీ కేసులు ఇప్పటివరకు ఒక్కటి కూడా నమోదు కాలేదని అధికారులు ముఖ్యమంత్రికి తెలియ చేశారు. రాష్ట్రంలోకి కొత్తగా వచ్చి వెళ్లే వాళ్ళపై దృష్టి పెట్టాలని, ఎక్కడ అనుమానం ఉన్నా పూర్తిస్థాయి పరీక్షలు జరపాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. ఈ కాన్ఫరెన్స్‌లో మంత్రి సత్యకుమార్, వైద్య శాఖ ఉన్నతాధికారులు భాగస్వాములయ్యారు.




18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

మంగళవారం | 7 జనవరి 2025 | పేజీలు 9


## కుప్పంలో ప్రతి ఇంటికి పూర్తి రాయితీతో

# సోలార్

### పీఎం సూర్యఘర్ సోలార్ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించిన సీఎం చంద్రబాబు



ప్రశాంతమైన కుప్పంలో గత పాకులు విధ్వంసం సృష్టించారు

సోలార్ విద్యుత్ ఉత్పత్తితో బిల్లు భారం తగ్గుదల

రాష్ట్రంలో ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టాలన్నా మొదట కుప్పం నుంచే అమలు చేస్తా



**కుప్పం / శాంతిపురం, మేజర్‌న్యూస్:**

రాష్ట్రంలో ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టాలన్నా మొదట కుప్పంలో ప్రయోగించాకే రాష్ట్రమంతటా అమలు చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కుప్పం నియోజకవర్గంలోని నడిమూరుగ్రామంలో పీఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ పైలట్ ప్రాజెక్టును సీఎం ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ పీఎం సూర్యఘర్ కింద కుప్పం నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వంద శాతం రాయితీతో సౌర ఫలకలు ఏర్పాటు చేసి విద్యుత్ అందించడమే అందించడమే నా లక్ష్యమన్నారు. కుప్పంను పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని ప్రతి ఇంటికీ సోలార్ ప్యానల్స్ అమర్చుతామన్నారు. మన ఇంటిపైనే కరెంటు ఉత్పత్తి చేసుకోవడం చాలా గొప్ప విషయమన్నారు. మా చిన్నప్పుడు కరెంటు సరిగా ఉండేది కాదు. లాంతర్ల దగ్గర చదువుకునేవాళ్లం. కరెంటు ఎక్కడో ఉత్పత్తి అయ్యేదని, దాన్ని మనం వాడుకునేవాళ్లమన్నారు. కరెంటు పోతే బాధతో తిట్టేవాళ్లం. ఇప్పుడు మన ఇంటిపైనే కరెంటు ఉత్పత్తి చేసుకునే పరిస్థితికి వచ్చామన్నారు. రాష్ట్రంలో 20లక్షల కుటుంబాలకు వారి ఇళ్లపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసి కరెంటు ఉత్పత్తి చేయాలని నిర్ణయించామన్నారు. నేను సోలార్, విండ్ కరెంటుకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాను. వీటి వల్ల కరెంటు ఉత్పత్తి చేస్తే చార్జీలు తగ్గుతాయి. 100శాతం సోలరైజేషన్ చేసేందుకు అధునాతన కాన్సెప్ట్‌తో ముందు కొచ్చిన ఐఐటీ కాన్పూర్ వారిని అభినందిస్తున్నాను.

**మన ఇంటిపైనే విద్యుత్ తయారీ:-** సూర్యఘర్ ద్వారా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునే వారికి రెండుకిలో వాట్లు కరెంటు ఉత్పత్తి చేసుకునేందుకు సబ్సిడీ వస్తుంది. ఒక్కో కిలో వాట్‌కు రూ.30వేలు చొప్పున రూ.60వేలు ఇస్తారు. అయితే రెండు కిలో వాట్లు కరెంటు ఉత్పత్తికి రూ.లక్షా10వేలు ఖర్చవుతుందన్నారు. దీనివల్ల నెలకు 200 యూనిట్లు కరెంటు ఉత్పత్తి చేసుకోవచ్చు. మీరు 60యూనిట్లు కరెంటు

మిగతా 8లో

## రాష్ట్రానికి ముఖ్యమంత్రినైనా..

# కుప్పానికి ఎమ్మెల్యేనే



వివరాలు 8లో

గత ఐదేళ్లలో కుప్పం అభివృద్ధి నిలిచిపోయింది

ఇక అన్ స్టాపబుల్‌గా నియోజకవర్గ అభివృద్ధి

మోడల్ నియోజకవర్గంగా,టూరిజం హబ్‌గా మార్చేందుకు నిర్దిష్ట ప్రణాళిక

పీపీపీ విధానంతో కుప్పం దశాదిశ మారుస్తా

యువతకు ఉద్యోగ, ఉపాధి లక్ష్యంగానే అడుగులు

స్వర్ణ కుప్పం విజన్-2029 డాక్యుమెంట్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

# తవ్వుకు పోతాం..మమ్మల్ని ఆపేదెవరు.?

**మెట్టు స్వర్ణముఖిలో ఆగని ఇసుక దందా.!?**

**ఇసుకాసురుల ఇష్టారాజ్యం.. అడ్డగోలు తవ్వకాలు**

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా,చిట్టమూరు మండలం,మెట్టు సమీపంలోని స్వర్ణముఖి నుండి ఇసుక అక్రమరవాణా తిలాపాపం తలా పిడికెడు అన్న చెందగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. భూగర్భ జలాలు అడుగంటి, తాగు నీటి పథకాలు నిర్వీర్యమవుతున్నా అక్రమ రవాణా ఆగడం లేదు. పరిమితికి మించిన లోతుల్లో తవ్వకాలు చేస్తున్నారు. ఇసుక నిల్వలు పూర్తయ్యేంత వరకు తవ్వకాలు జరుపడంతో భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారనుంది. ఇక్కడ తవ్విన గుంతల్లో ఇప్పటికే ఇద్దరు మృత్యువాత పడ్డా అధికారుల్లో చలనం మాత్రం రావడం లేదు.ఇంత జరుగుతున్నా తవ్వుకుపోతాం.. మమ్మల్నెవరు ఆపేదని ఇసుక దందాను మళ్లీ షురూ చేశారు. అడ్డగోలు తవ్వకాలతో ఇష్టారీతిగా ఇసుకాసురులు చెలరేగిపోతున్నారు. ప్రశ్నించాల్సిన పాలకులు, కట్టడి చేయాల్సిన అధికారుల మౌనం విమర్శలు,ఆరోపణలకు తావిస్తున్నాయి. వైసిపి పాలనలో ఇసుక రవాణాపై నోరు పారేసుకున్న నాయకులు ప్రస్తుతం అక్రమ ఇసుక రవాణపై ప్రశ్నించకపోవడంతో వ్యతిరేకత, విమర్శలు వెల్లువెత్తు తున్నాయి.



ఉమ్మడి నెల్లూరు జిల్లా, ప్రస్తుత తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం మెట్టు సమీపంలోని స్వర్ణముఖి ఇసుకకు మంచి గిరాకీ ఉంది. చెన్నై, బెంగళూరు ప్రాంతాలకు దగ్గరగా నాణ్యతా ప్రమాణాలు కలిగిన ఇసుక

మిగతా 2లో

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 39 వినతులు

**కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుండి 39 వినతులు వచ్చాయని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. టౌన్ క్లబ్ పక్కన రోడ్డు వెడల్పు కోసం తీసుకున్న స్థలానికి టి.డి.ఆర్. బాండ్ ఇవ్వాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ కోరారు. కాగా తాము కొర్లగుంట మారుతినగర్ నందు నివసిస్తున్నానని, రికార్డుల్లో ముత్యలరెడ్డి పల్లి న్యూ మారుతి నగర్‌గా నమోదు అయినదని మార్పు చేయాలని కోరారు. టి.డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, రాజీవ్ గృహకల్ప కింద ఇంటికోసం డబ్బులు కట్టామని ఇల్లు రాలేదు మా నగదు మాకు ఇవ్వాలని కోరారు. తాను మాజీ సైనికుడిని నాకు గృహ నిర్మాణ పథకంలో ఇల్లు ఇప్పించాలని, శివజ్యోతి నగర్ నందు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వలన చుట్టూ పక్కల బోర్లలో నీరు రావడంలేదని తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ హైస్కూల్‌ను జూనియర్ కాలేజీగా అప్గ్రేడ్ చేయాలని, శెట్టిపల్లి పట్టాదారులకు రెండ్లు సెంట్లు స్థలం ఇవ్వాలని, పోస్టల్ కాలనిలో చెట్లు తొలగించాలని, సి.సి రోడ్లు వేయాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు వెంటనే సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, రవి, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, మేనేజర్ హాసిమ్, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, డి.ఈ.లు, సూపరింటెండెంట్లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలి : సర్పంచ్ ఫిర్యాదు

**గూడూరురూరల్, మేజర్‌న్యూస్:** నివాసాలకు అతి సమీపంలో సాధనా మినరల్స్ యాజమాన్యం అక్రమంగా మైనింగ్ జరుపుతున్న అక్రమ మైనింగ్ కారణంగా గ్రామస్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని సర్పంచ్ ఈదగాలి వసంత్ కుమార్ రెడ్డి సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అందజేసిన వినతిపత్రంలో మైనింగ్ వల్ల ఇప్పుడు, భవిష్యత్తులలో గ్రామ ప్రజలకు, గ్రామంలోని జీవ జాతులకు ఇబ్బంది కలుగుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా గ్రామ సమీపంలో మైనింగ్ జరుపుటకు పంచాయితీ లోని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకస్తున్నారని తెలిపారు. గ్రామం లో సాధనా మినరల్స్ సర్వే నెం: 15-8, 191-821లలో ఖాతా నెంబర్ 523 లో సుమారు 20 ఎకరాలలో మైనింగ్ జరుపుతున్నారని అన్నారు. పంచాయితీ పరిధిలో మైనింగ్ జరుపుటకు పంచాయితీ దృష్టికి తీసుకొనక రాకపోవడం చూస్తే వారు కచ్చితంగా నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహారిస్తున్నారనేందుకు నిదర్శనం అన్నారు. పంచాయితీ దృష్టికి తీసుకురాకుండా మైనింగ్ జరుపుట వలన ప్రజల యొక్క ఆస్తి నష్టం జరుగుటకు ఆస్కారం ఉందన్నారు. సాధనా మినరల్స్ మైనింగ్ కార్యకలాపాలు పంచాయితీ దృష్టికి తెలియజేయకపోవడం ప్రజాభిప్రాయ సేకరణ జరపకపోవడంపై విచారణ జరిపి గ్రామ పంచాయితీకి న్యాయం చేయాలని సర్పంచ్ వినతిపత్రం ద్వారా కోరారు.

# నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి స్ఫూర్తితో తన రాజకీయ ప్రస్థానం

**కొడవలూరు దామోదర్ రెడ్డి**

**వాకాడు, మేజర్‌న్యూస్:** తన రాజకీయ గురువు, మాజీ సీఎం దివంగత నేదురుమల్లి జనార్దన్ రెడ్డి స్ఫూర్తితో 1986 నుంచి నా రాజకీయ ప్రస్తానం మొదలైందని వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా అధికార ప్రతినిధి కొడవలూరు దామోదర్ రెడ్డి తెలి పారు. వాకాడు మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు



దువ్వూరు విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వాకాడులో సోమవారం ఉదయం వైయస్సార్సీపి ఉమ్మడి నెల్లూరు జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నికైన సందర్భంగా దామోదర్ రెడ్డిని కోట, వాకాడు మండలాలకు చెందిన పలువురు వైసీపీ నాయకులు ఘనంగా సత్కరించారు. భారీ కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అంతేకాకుండా వైకాపా రాష్ట్ర కార్యవర్గంలో దామోదర్ రెడ్డిని నియమించాలని కూడా కోరారు. దామోదర్ రెడ్డి మాట్లాడుతూ వాకాడు మండలంలోని వైకాపా నాయకులందరూ కలిసికట్టుగా ఒక మిత్ర బృందంగా పార్టీ కోసం పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు దువ్వూరు విజయ భాస్కర్ రెడ్డి, ఎరటపల్లి మధుసూదన్ రెడ్డి, దువ్వూరు వెంకటరమణారెడ్డి, దువ్వూరు మధుసూదన్ రెడ్డి, పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, నెల్లూరు పెంచల్ రెడ్డి, వాకాటి జనార్దన్ రెడ్డి, ఏనుగు సుధాకర్ నాయుడు, రవి రెడ్డి, భూధనపు వెంకటరత్నంలు పాల్గొన్నారు.

# రెండవ సెమిస్టర్ ఫలితాలలో ఎంవిఆర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని ఎంవిఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎస్వి యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ రెండవ సెమిస్టర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరచి పలమనేరు టౌన్ టాపర్స్ గా నిలిచినట్లు ఎం వి ఆర్ రెడ్డి తెలిపారు. బీకాం నందు పి పూజిత(9.15) ఎస్ అమృషా(9.15) యు నజీరా (9.10) బిసిఏ నందు ఏ హిమబిందు ( 9.16) ఎన్.లయ(9.0) బిబిఏ నందు పి హారతి(9.16) ఎస్ హరికృష్ణ(9.0) బీఎస్సీ నందు




శైలజ(9.0) పి.మేనక (9.0) జిపిఏలు సాధించారు. ఎంతటి విజయానికి కారకులైన విద్యార్థులను అధ్యాపక బృందాన్ని కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ సుధా వారిని అభినందించారు.

# తప్పుకు పోతాం..మమ్మల్ని ఆపేదెవరు ?

(మొదటిపేజీ తరువాయి)

ఇక్కడ లభిస్తుండడంతో అక్రమార్కులు కొందరు స్వర్ణముఖిని చేరపట్టారు. అక్రమ సంపాదనకు రుచి మరిగిన తోడేళు అడ్డూ,అదుపు లేకుండా టన్నుల కొద్ది ఇసుక నిత్యం తవ్వి కొల్లగొట్టి జేబులు నింపుకుంటున్నారు.రోజుకు వందకు పైగా ట్రాక్టర్లు ద్వారా ఇసుకను తరలిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. 20 నుంచి 30 అడుగుల లోతు వరకు తవ్వకాలు చేస్తుండడం గమనార్హం.ఎలాంటి అనుమతులు లేకుండానే రోజుకు 100నుండి 150 ట్రాక్టర్ల సాయంతో టన్నుల కొద్ది ఇసుక అక్రమంగా తరలి వెళ్తోందని ఆరోపిస్తున్నారు. విచ్చలవిడిగా ఇంత జరుగుతున్నా రెవిన్యూ,సంబంధిత అధికారులు మాత్రం మిన్నుకుండి పోయారన్న విమర్శలున్నాయి. భారీ ఎత్తున తవ్వకాలు జరుగుతున్నప్పటికీ అధికారులు చెలించకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మెట్టు ఇసుక రీచ్ నుండి నిత్యం వందకు పైగా ట్రాక్టర్లు రాకపోకలు సాగిస్తుండడంతో పరిసర ప్రాంత గ్రామాల రోడ్లు ధ్వంసమై ప్రయాణం నరకంగా మారిందని స్థానికుల పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టించుకోవాల్సిన వారు గుడ్డెద్దుకు పళ్ళు తోముతున్నారా లేక అందిన కాడికి దండుకుని మిన్నుకుండి పోతున్నారా అన్న విమర్శలు, ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి. నిబంధనలకు విరుద్ధంగా తోలకాలు జరుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# వీఆర్ఏ పుల్లమ్మ మృతి

**రెవెన్యూ సిబ్బంది నివాళి**



**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులోని వీఆర్ఏ గాయం పుల్లమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. తహసీల్దార్ రామయ్య, డిప్యూటీ తహసీల్దార్ సందీప్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్ వీఆర్వో కాటమ్మ, నెల్సన్, విఆర్ఎల్ లు మృతి చెందిన పుల్లమ్మకు పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. మృతురాలు కుటుంబ సభ్యులను తహసీల్దార్ రామయ్య పరామర్శించారు.

వీఆర్ఏ పుల్లమ్మకు భూస్థాపన ఖర్చులు కుటుంబ సభ్యులకు అందించారు. వాకాడు ఉప సర్పంచ్ పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, నాయకులు గూడూరు సుధాకర్ రెడ్డి, పలువురు నాయకులు పుల్లమ్మ మృతదేహం వద్ద నివాళులు అర్పించారు, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# రాస్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు రాస్ కార్యాలయంలో రాస్ వ్యవస్థపాక అధ్యక్షులు పద్మశ్రీ డాక్టర్ గుత్తా మునిరత్నం జయంతిని పురస్కరించుకొని ఎన్‌టిఆర్ ట్రస్ట్ సౌజన్యంతో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. అలాగే యాచకులకు, ఏరియా ఆసుపత్రిలోని రోగులకు అన్నదానం చేశారు. అలాగే పలు సేవా కార్యక్రమాలు చేశారు. సిద్దార్థ కళాశాల, వెంకట పెరుమాళ్ కళాశాల విద్యార్థులు, ఆటో కార్మికులు, టిడిపి నాయకులు సుమారు 72 మంది రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి చిత్తూరు జిల్లా అధికారి చినబాబు మాట్లాడుతూ మునిరత్నం చేసిన సేవలు వెలకట్టలేనివి అన్నారు. అలాగే రాస్ సేవలను నియోజకవర్గంలో మరింత విస్తృత పరచాలని కోరారు. రాస్‌ను ప్రస్తుతం వెంకట రత్నం ముందుకు నడిపిస్తూ ముని రత్నం ఆశయాలు సాధనకు కృషి చేస్తూ వున్నారని కొనియాడారు. రాస్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ, సహకారం అందిస్తుందన్నారు. అనంతరం రక్త



దానం చేసిన దాతలకు ధ్రువీకరణ పత్రాలు, జ్యూస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో రాస్ అధికారులు రవి, శేఖర్, తేజ కమల, ఎన్‌టిఆర్ ట్రస్ట్ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫ్లెక్సీలు, బోర్డులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నగరంలో ఎక్కడైనా కూడళ్లు, ఫుట్‌పాత్లు తదితర ప్రాంతాల్లో ఫ్లెక్సీలు, బోర్డులను అడ్డదిడ్డంగా ఏర్పాటు చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య హెచ్చరించారు. నగరంలో ఫ్లెక్సీలు, బోర్డుల ఏర్పాటు, టి.డి.ఆర్. బాండ్ల పంపిణీపై టౌన్ ప్లానింగ్ అధికారులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జనన, మరణాలు, పండుగలకు, రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను, బోర్డులను నగరంలోని పలు కూడళ్లలో, ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేస్తున్నారన్నారు. దీంతో వాహన చోదకులు, ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాబట్టి నగరంలో ఫ్లెక్సీలు, బోర్డులను, ఏర్పాటు చేయరాదని అన్నారు. అనుమతులు పొందిన హోర్డింగులపైన మాత్రమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది నగరంలో పర్యవేక్షణ చేసి ఎక్కడైనా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వాటిని తొలగించి



వారికి అపరాధ రుసుము విధించాలని అధికారులను ఆదేశించారు. టి.డి.ఆర్. బాండ్లు పంపిణీకి అన్ని దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. అన్ని సక్రమంగా ఉన్నవారికి బాండ్లు పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఆర్.డి. సంజీవ్ కుమరన్, సబ్ రిజిస్ట్రార్ నీరజ, డిసిపి మహాపాత్ర, తుడ సీపీఓ దేవికుమారి, ఏసిపి బాలాజి, టిపిబిఓలు పాల్గొన్నారు.

## నెల్లూరులో కలపాలని సబ్‌కలెక్టర్‌కు విన్నపం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరులో కలపాలని కోరుతూ జెఏసి ఏకగ్రీవ తీర్మానాన్నిసబ్‌కలెక్టర్‌కు అందచేశారు. సోమవారం ఉదయం ప్రత్యేక గ్రీవెన్స్‌లో భాగంగా జెఏసి నాయకులు సబ్ కలెక్టర్ కార్యాయలంలో వినతి పత్రం అందచేశారు. జెఏసి నాయకులు మాట్లాడుతూ జిల్లాల విభజన సమయంలో ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా గూడూరు నియోజకవర్గాన్ని తిరుపతిలో కలపడం జరిగిందన్నారు. దీనిపై ఇప్పటికీ ప్రజల్లో ఆందోళన నెలకొందని, ఇకనైనా అందుకు తగినవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు కాలేషా, ప్రభాకర్, భాస్కర్‌గౌడ్, పెంచలయ్య పాల్గొన్నారు.

## ఏఎస్ఐ మహేంద్రపై చర్యలు తీసుకోండి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తనును కులం పేరుతో దూషించిన ఏఎస్ఐ మహేంద్రపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సోమవారం మురళి తనకూతురు తో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ తన అక్క లీలావతికి తమకు ఆర్థిక లావేదల విషయం లో గొడవ జరిగిందని ఈ విషయమై పుంగునూరు పోలీస్ స్టేషన్లో లీలావతి కంప్లైంట్ చేసిందని విచారణ కోసం ఏఎస్ఐ తనను పిలిపించారన్నారు. అక్కడ ఆయన తమ కూతురు ముందే దుర్భాషలాడి కులం పేరుతో దూషించారని అందుకోసం బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఇటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో తను ఆత్మహత్య చేసుకుంటానని తల నేలకు బాదుకుంటు నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న సీఐ శ్రీనివాసులు అక్కడికి చేరుకుని బాధితునికి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో నిరసన విరమించుకున్నారు.



## చేనిగుంట గ్రామంలో చోరీ

**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చేనిగుంట గ్రామంలో ఆదివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ఓ ఇంట్లో దూరి చోరీకి పాల్పడినట్లు సోమవారం ఇంటి యజమాని పోలీసులకు సమాచారం అందించారు. తడ ఎస్సై కే.కొండప నాయుడు వివరాలు మేరకు చేనిగుంట గ్రామంలో కాపురం ఉంటున్న రమణయ్య ఓ కంపెనీలో ఉద్యోగం నిమిత్తం డ్యూటీకి వెళ్ళగా అదే రోజు అతని భార్య శక్తి మాలతో గుడికి వెళ్లడంతో ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి దుండగలు ఇంట్లో ప్రవేశించి బీరువా పగలగొట్టి అందులో ఉన్న బంగారును అపహరించుకుని వెళ్ళినట్లు బాధితుడు ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.



## వ్యక్తిత్వ నిర్మాణమే ప్రగతికి సోపానం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** వ్యక్తిత్వ నిర్మాణమే ప్రగతికి సోపానమని జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ జాతీయ అధ్యక్షుడు అంకుర్ జున్‌వాలా పేర్కొన్నారు. సోమవారం తిరుపతిలోని ప్రముఖహోటల్లో రెండు రాష్ట్రాల జెసిఐ చాప్టర్ అధ్యక్షుల మూడు రోజుల శిక్షణా శిబిరాన్ని ప్రారంబించారు. ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు సామర్థ్యాలు, నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. జాతీయఉపాధ్యక్షుడు సుమిత్ గోయల్ అధ్యక్షత వహించారు. శిక్షకులు, శిరీష్ దండూ, పూసర్ల రజిత, ఎన్‌బి.హర్షవర్ధన్ రెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తిరుపతిజోన్ జెసిఐ అధ్యక్షులు శేషసాయి, జోన్‌ల అధ్యక్షులు సంతోష్, చతుర్వేది, భరత్, జాతీయ నేతలు జివిల్ మనోహర్, కృష్ణమూర్తి, చాప్టర్ అధ్యక్షులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సుకు విశేష స్పందన

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని అర్లపాడు గ్రామంలో సోమవారం జరిగిన రెవిన్యూ సదస్సుకు విశేషణమైన స్పందన లభిం చింది. అర్లపాడు గ్రామంలోని జరిగిన రెవెన్యూ సదస్సుకు భూ భాదితులు పెద్ద ఎత్తున చేరుకొని తహసీల్దార్ ఎస్.ద్వారకానాద్ రెడ్డికి అర్జీలు అందచేశారు. అర్జీలు స్వీకరించిన తహసీల్దార్ మాట్లాడుతూ భూసమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోషి భాయ్,మండల సర్వేయర్ పూజిత, తిరుపతి పార్లమెంట్ బీసీసెల్ ఉపాధ్యక్షులు పాలచురు సుబ్బరామయ్య, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నరేంద్ర యాదవ్, రైతులు పాల్గొన్నారు.



## గడ్డంవారిపల్లి స్కూల్‌ను సందర్శించిన వైద్య బృదం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని గడ్డంవారిపల్లిలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్రీయ బాలస్వస్థ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని 36 మంది పిల్లలను పరీక్షించి, తగిన మందులు వైద్యసలహాలిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పవన్‌కుమార్ మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత దోమల ద్వారా వచ్చు వ్యాధుల గురించి తెలియజేశారు. అంగన్వాడి సెంటర్‌ను కూడా సందర్శించారు. ఉపకేంద్రం ఆవరణలో గల పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ చెన్నకేశవులు, టీచర్ పుష్పరాణి, సూపర్‌వైజర్ జమున, 104 సిబ్బంది, సబ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.



## రక్తదాతలు కండి.. ప్రాణాలను కాపాడండి : ఎస్.వెంకటరత్నం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పద్మశ్రీ డాక్టర్ గుత్తా మునిరత్నం 89వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ సేవా సమితి (రాస్) సేవా నిలయం నందు స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాస్ ప్రధానకార్యదర్శి డాక్టర్.ఎస్ వెంకటరత్నం మాట్లాడుతూ మునిరత్నం సేవల మార్గదర్శకులు, నిరంతర శ్రామికుడు, నిత్య కృషివళుడు నిరుపేదల ఆశాజ్యోతి, రాయలసీమ రత్నం, ఎన్నో అవార్డులు పొందిన నిగర్వి, మీరు వేసిన ప్రతి అడుగు మాకు ఆదర్శమని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పాశ్చాత్య దేశాలలో రక్తదానం చేయడంలో ఉన్న చైతన్యం మనదేశంలో తక్కువగా ఉండటం వల్ల ఇప్పటికి నాలుగు కోట్ల మంది ప్రజలు రక్తంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారి ఆశయ సాధనకు సిబ్బందితోపాటు కమిటి సభ్యులు దృఢ సంకల్పంతో కార్యక్రమాలను కొనసాగింపు నిజమైన నివాళులు అని తెలిపారు. రక్తదానం చేయడం అనేది ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్ఫూర్తిదాయకంగా గుర్తించి దానం చేయడం వల్ల ప్రాణ దాతలుగా మారాలని కోరారు. రాస్ సంయుక్త కార్యదర్శి మమత మాట్లాడుతూ జాతీయస్థాయిలో నాలుగ అవార్డులు వ్యక్తిగతంగా 50 అవార్డులు రావడానికి ఆయన చేసిన సేవలే నిదర్శనమని తెలిపారు. బ్లడ్ బ్యాంక్ వారికి మహిళా సంఘాలు, వారి కుటుంబ సభ్యులు, సిబ్బంది సహకారంతో స్వచ్ఛందంగా 200 యూనిట్లను రక్తదానం చేయడం కొన్ని కోట్ల పుణ్యఫలమని తెలపడంతో పాటు వారికి సర్టిఫికెట్స్ అందించడం జరిగింది. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జీవనధానంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. తిరుపతి పట్టణంలోని రుయా, ప్రసూతి హాస్పిటల్, బాలాజీ బస్టాండ్, అలిపిరి, కపిల్ తీర్థం గుడి తదితర ప్రాంతాలలోని, అనాధలకు నిరాశ్రయులకు దాదాపు 500మందికి ఉచితంగా మంచినీరు, అన్నం ప్యాకెట్లు, వీల్ చైర్, లాంగ్ హ్యాండ్ స్టిక్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా వికాస్ అధ్యక్షులు సమత, రాస్ ప్రాజెక్టు డైరెక్టర్స్ నాగరాజు, యువరాజు, మోహన్, ప్రసాద్, నందిని, రాస్ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ



**గూడూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పాలిచెర్లవారిపాళెం ఉన్నత పాఠశాలలో సోమవారం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేశారు. పాఠశాల కోఆప్షన్ సభ్యులు వెలగపూడి ప్రదీప్ కుమార్ దాతృత్వంతో తెలుగు, ఇంగ్లీష్ స్టడీ మెటీరియల్ పంపిణీ జరిగింది. ప్రధానోపాధ్యాయులు బి.సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు.

విద్యాకమిటీ ఛైర్మన్ షకీలా మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు సహాయం చేయడం గొప్ప విషయం అన్నారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులు బాగా చదువుకుని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వక్తలు అభిప్రాయపడ్డారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్ర, చంద్రశేఖర్, మాధవయ్య, ప్రజేంద్ర రెడ్డి, నాగభూషణమ్మ, సురేంద్ర, గ్రామపెద్దలు సుబ్రహ్మణ్యం నాయుడుతో పాటు విద్యా కమిటీ సభ్యులు కూడా పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చు : రూరల్ సీఐ

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని రేణిగుంట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి కృష్ణ, రేణిగుంట ఎస్సై అరుణకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న గాజులమండ్యం సిఐ మురళీకృష్ణ మాట్లాడుతూ సీసీ కెమెరాల ద్వారా కలిగే ఉపయోగాలను తెలియజేశారు. సీసీ కెమెరా 100 మంది పోలీసుల తో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామంలోని ప్రధాన రహదారులు బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజుల మండ్యం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ, రేణిగుంట అర్బన్ ఎస్ఐ అరుణ్ కుమార్ రెడ్డి, గాజులమండ్యం ఏఎస్ఐ శారద, రైటర్ గౌరీ నాయుడు,పోలీస్ సిబ్బందిపాల్గొన్నారు.



## విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై నేటి నుంచి ప్రజాభిప్రాయ సేకరణ

### ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కె.సంతోష రావు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపి.ఎస్పిడిసిఎల్) 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను సమర్పిం చిన ఆర్థిక ఆవశ్యకత, విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై ఈనెల 7వ తేది నుంచి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణా మండలి (ఎపిఇఆర్‌ఎ) బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 7, 8వ తేదీల్లో విజయవాడలోని ఎ కన్వెన్షన్ సెంటర్లోనూ, 10వతేదీన కర్నూలులోని రాష్ట్ర విద్యుత్ నియంత్రణా మండలి కార్యాలయంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరుగుతుందన్నారు.



ఈ మూడు రోజుల్లో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం1గంట వరకు నేరుగానూ, తర్వాత మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వినియోగదారులు, అభ్యంతరాలు, సూచనలు వెల్లడించవచ్చని తెలిపారు. ఎపిఇఆర్సి చైర్మన్(ఇన్చార్జ్) ఠాకూర్ రామ్‌సింగ్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో అభ్యంతరదారులు తమకు సమీపంలోని విద్యుత్ సర్కిల్, డివిజనల్ కార్యాలయాల నుంచి పాల్గొని, టారిఫ్ ప్రతిపాదనలపై సూచనలు, అభ్యంతరాలు, అభిప్రాయాలను తెలియజేయవచ్చన్నారు.

# వెంకట్రామిరెడ్డి నోరు అదుపులో పెట్టుకో

## - టీడీపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్




**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్ర ఉద్యోగ సంఘం నాయకుడిగా కాకుండా ఒక రాజకీయ నాయకుడు లాగా వ్యవహరిస్తున్నారని, వెంకట్రామిరెడ్డి తనను తాను ఎక్కువగా ఊహించుకొని, జబ్బులు చారుచుకుంటున్నాడని వెనక ఉన్నటు వంటి అదృశ్య శక్తులు మాట్లాడమంటే, అదృశ్య శక్తులు జగన్మోహన్ రెడ్డి వేసే కుక్క బిస్కెట్లు కి తోక ఊపుకుంటూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలని హేలనగా మాట్లాడుతున్నావు. ఏరోజు విధులుకు హాజరు కాని వెంకటరామిరెడ్డి, విధులకు దుమ్మాకొట్టి ప్రజా ధనాన్ని జీతంగా తీసుకొని పత్రికా ప్రకటనలుస్తూ, ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఉపాధ్యాయులని వైన్ షాపులో వద్ద విధులు నిర్వహించమన్నప్పుడు వెంకటరామిరెడ్డి ఏ క్కడ దాన్కొని ఉన్నావు అని సూటిగా ప్రశ్నిస్తున్నామని ఉద్యోగస్తులకి డిఏలు ఇవ్వకపోతే అంతు చూస్తామని చెప్పి మాట్లాడుతున్నాడు. ఐదేళ్ల పాలనలో జగన్మోహన్ రెడ్డి ఆరు డి.ఏ లు ఇవ్వనప్పుడు వెంకటరామిరెడ్డి ఏ గుడ్డి గాడిదికు పళ్ళు తోముతున్నాడు ఎందుకు నోరు తెరిచి మాట్లాడలేదు బ్లాక్మెయిల్ రాజకీయాలు మానుకోకపోతే వెంకటరామిరెడ్డికి తగిన రీతిలో గుణపాఠం చెప్తాం అన్నారు. ఈ. మీడియా సమావేశంలో టిడిపి పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేషక్, మండల పార్టీ నాయకుడు మధు యాదవ్, జిల్లా తెలుగు యువత మాజీ కార్యదర్శి వాసు నాయుడు, టిడిపి నాయకుడు సురేష్, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుకి స్వాగతం పలికిన మంత్రి, అధికారులు

**శాంతిపురం, మేజర్ న్యూస్:** మూడు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం మధ్యాహ్నం 12.05 గంట కు గుడుపల్లి మండలం,ద్రావిడ యూనివర్సిటీ ఇందిరా గాంధీ స్టేడియం నందు ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, అనంతపురం రేయింజ్ డి ఐ జి.షి మోషీ, ఎస్పీ మణికంఠ చెందొలు, జాయింట్ కలెక్టర్ జి.విద్యాదరి, కడపిడి వికాస్ మర్మత్, డిఎఫ్ ఓ.భరణి ముఖ్య మంత్రికి స్వాగతం పలికారు.









# కుప్పం పర్యటనలో నగరి ఎమ్మెల్యే భాను

**నగరి, మేజర్‌న్యూస్:** కుప్పం పర్యటనలో నగరి శాసనసభ్యులు గాలి భానుప్రకాష్ను ఆప్యాయతంగా పలుకరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

# సీఎంకు స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ థామస్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం కుప్పం పర్యటనకు విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ విఎం థామస్ స్వాగతం పలికారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు.



# వాస్తవాలకు ప్రతిరూపం సూర్య దినపత్రిక

## - శ్రీకాళహస్తి ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డి




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం ప్రముఖులచే సోమవారం సూర్య దినపత్రిక నూతన సంవత్సరం కేలండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాశ్ రెడ్డి సోమవారం తన కార్యాలయంలో 2025 సూర్య దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది.

# వ్యాపార సముదాయాల నుండి చెత్త సేకరణ పక్కాగా చేయాలి

## - పార్కులను శుభ్రంగా ఉంచాలి

## - కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** నగరంలో వ్యాపార సముదాయాలు, అపార్ట్మెంట్లు నుండి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, ప్రజలకు ఆహ్లాదాన్ని అందించే పార్కులను శుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలో అభివృద్ధి పనులు, ఇంటింటి చెత్త సేకరణ, పన్నుల వసూళ్లు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక వినతుల పరిష్కారం తదితర అంశాలపై అధికారులతో సోమవారం కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఇంటింటి చెత్త సేకరణ లాగానే అన్ని హెూటల్స్, వ్యాపార సముదాయాల వద్ద వేర్వేరుగా చెత్త సేకరణ చేయాలని అన్నారు. వేరు చేసిన చెత్తను అందరూ నగరపాలక సంస్థ సిబ్బందికి అందించేలా చూడాలని అన్నారు. నగర ప్రజలకు ఆహ్లాదాన్ని అందిస్తున్న పార్కులను శుభ్రంగా ఉంచాలని అన్నారు. పార్కులు, స్కూల్స్ లో మరుగుదొడ్లు లేవని ఫిర్యాదులు వస్తున్నాయని, అంచనాలు సిద్దం చేస్తే మరుగుదొడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మొదటిదశలో రోడ్లలో గుంతలు పూడ్చడం జరిగిందని, ఇప్పుడు గుర్తించినవి కూడా త్వరగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వీటన్నింటినీ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. పన్నులను సకాలంలో వసూలు చేయాలని అన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో వచ్చిన వినతులు సకాలంలో పరిష్కరించాలని అన్నారు. అన్నా క్యాంటీన్లు నిర్వహణ, నాణ్యమైన భోజనం అందించేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. అన్ని సక్రమంగా ఉన్నవి పరిశీలించి టి.డి.ఆర్. బాండ్ల తయారీకి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు అందరూ సమన్వయం చేసుకుని అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, మేనేజర్ హాసిమ్, డి.ఈలు, సూపరింటెండెంట్లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య క్యాలండర్ ఆవిష్కరణ

**రేణిగుంట, మేజర్ న్యూస్:** సూర్య తెలుగు దినపత్రిక 2025 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన రేణిగుంట ఎంపీడీవో విష్ణు చిరంజీవి. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బందితో కలిసి సూర్య దినపత్రిక ఆవిష్కరించి సూర్య దినపత్రిక యాజమాన్యానికి, పాత్రికే సిబ్బందికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట ఎంపీడీవో కార్యాలయం ఏఓ అధికారి పిచ్చిరెడ్డి, జి పాలెం పంచాయతీ కార్యదర్శి వెంకటరత్నం, రేణిగుంట గ్రామపంచాయతీ కార్యదర్శి మనీ, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



# వైష్ణవీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

**చౌడేపల్లి మేజర్ న్యూస్:** మండలంలోని పుదిపట్లలో వెలసివున్న వైష్ణవీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే ఆలయం లోని ఆంజనేయ స్వామి వారిని,వైష్ణవి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు. అశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మ వారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలమ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబును కలసిన ఎంపీ, పూతలపట్టు ఎమ్మెల్యే కాణిపాకం ఈఓ

**ఐరాల మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజక వర్గం కుప్పం పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం ముఖ్యమంత్రి ని చిత్తూరు పార్లమెంట్ సభ్యుడు దుగ్గమర్ల ప్రసాద్,పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహన్, కాణిపాకం ఆలయ ఈవో కె.పెంచల కిషోర్ లు మర్యాద పూర్వకంగా కలసి పుష్పహారంతో సత్కరించి వేదపండితులుచే అశ్వరచన చేసిన అనంతరం కాణిపాకంశ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి తీర్ధ ప్రసాదాలు, చిత్రపటాలు, శేష వస్త్రాలు అందజేశారు.





# ఒక పక్క రాజకీయం మరో పక్క ఉద్యోగం!

- పెళ్లకూరు రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకుంటున్న తాళ్ల రెడ్డి
- 2015 నుండి జనసేన పార్టీకి నమ్మిన బంటు
- పార్టీ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిన తాళ్ల రెడ్డి
- నిరంతరం ఉయ్యాల అడుగు జాడల్లో నడుస్తున్న తాళ్ల రెడ్డి
- కూటమి ప్రభుత్వం కోసం అహర్నిశలు కష్టపడిన తాళ్ల రెడ్డి
- యువతకు ఆదర్శంగా నిలుస్తూ గుండెల్లో గూడు కట్టుకున్న నేత
- జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి మంత్రుల వరకు పరిచయాలు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఓ పక్క సాఫ్ట్వేర్ ఉద్యోగం మరో పక్క రాజకీయం అంటూ జనసేన పార్టీ అధినేత,పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ అంటే ప్రాణం ఉన్న వ్యక్తి,జనసేన పార్టీ అంటేనే నా ఊపిరి అంటున్న వ్యక్తి మండలంలోని పునబాక గ్రామానికి చెందిన తాళ్ళ రెడ్డిశ్రీనివాస్. చిన్నపటి నుండి తన డిగ్రీ, విద్యాభ్యాసం నుండి రాజకీయ రంగంలో అంచెలంచెలుగా ఎదగాలి అనుకున్నారు. ఈ మేరకు రాష్ట్రంలో జనసేన పార్టీ ఆవిర్భావం నుండి గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు యువతను కలుపుకుంటూ పోతూ తన కష్టార్జితంలో జనసేన పార్టీ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి మండల స్థాయిలో తనదైన ముద్ర వేసుకుంటున్నారు. నియోజకవర్గం స్థాయిలో ఉన్న జనసేన నాయకుల దగ్గర మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకొని, జనసేనపార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్ అడుగుజాడల్లో నడుస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో సూళ్లూరుపేట నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి డా.నెలవల విజయ శ్రీ, పార్ల మెంట్ అభ్యర్థి అయిన వరప్రసాద్ గెలుపే లక్ష్యంగా అహర్నిశలు కష్టపడ్డారు. ఎన్నికల ప్రచారంలో మండలం అంతా పార్టీ నేతలతో కలిసి తిరిగి కూటమి అభ్యర్థి డా. నెలవల విజయ శ్రీ గెలుపు కోసం భారీ ఎత్తున ప్రచారం చేసారు. సోషల్ మీడియా వేదికైన వాట్సాప్, ఫేస్బుక్ లలో అనునిత్యం కూటమి మేనిఫెస్టోని ప్రజలందరు చూసే విధంగా తన వాట్సాప్ స్టేటస్‌లో పెట్టేవారు. ఓ పక్క సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసుకుంటూ కూటమి పార్టీ కార్యక్రమాల్లో అనునిత్యం పాల్గొంటున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రతి కార్యక్రమంలో పాల్గొంటున్నారు. జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఉన్న ప్రస్తుత మంత్రులతో బాగా పరిచయాలు ఉన్నా రాబోయే రోజుల్లో జనసేన యువ నాయకులుగా ఉన్న తాళ్ళ రెడ్డి శ్రీనివాస్‌కు జనసేన పార్టీ ఏ పదవి కట్టుబెట్టుతుందో వేచి చూడాలి మరి.

# శక్తి ఆలయంలో ఘనంగా ఇరుముడి ఉత్సవాలు

**నగరి, మేజర్‌న్యూస్:** పట్టణంలో వెలసి ఉన్న ఆదిపరాశక్తి ఆలయం నందు ప్రత్యేక అభిషేకాలు పూజలు గత వారం రోజులుగా జరుగుచున్నాయి పట్టణ ప్రాంత భక్తులు పరిసర ప్రాంత భక్తులు అమ్మ వారి శక్తి మాల ధరించి ఇరుముడి ఉత్సవములో పాల్గొంటున్నారు. అందులో భాగంగా ఆలయంలో ప్రత్యేక అన్నదాన కార్యక్రమం సహపంక్తి భోజన కార్యక్రమం సుమారు 700 మందికి వివిధ రకములైన వంటకాలను భక్తులకు వడ్డించడం జరిగింది. తదుపరి 36 మంది వయోవృద్ధులకు చీరలు .పంచలు, వస్త్రాదానం చేయబడినది శక్తి మాల ఎరుపు దుస్తులు ధరించిన మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని సేవించుకున్నారు.



## ఊరందూరు జగనన్న కాలనీలో
# గ్రీవెన్స్ బాధితులు అర్జీలు ఇవ్వండి : ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఊరందూరు సమీపంలో గల జగనన్న కాలనీలో ఈ నెల 9వ తేదీ గురువారం ఉదయం 9 గంటలు నుంచి గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు వారు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని.. అసలైన లబ్దిదారుల పేరిట పట్టాలు ఉన్నాయో. వైయస్సార్ పార్టీ కార్యకర్తలకు ఉన్నాయా. వాస్తవాలు తెలుసుకోవడానికి అన్ని వర్గాల ప్రజల నుండి అర్జీలు సేకరించడానికి ఈ గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి స్వయంగా ఈ ఫిర్యాదులు స్వీకరిస్తారని వారు తెలిపారు. జగనన్న కాలనీలో పట్టాలు పొందిన వారు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కార్యాలయం వారు కోరారు. ఆ ప్రాంత రైతులకు సంబంధించి భూములను బలవంతంగా లాక్కొని రైతులకు అరా కోరా డబ్బులు ఇచ్చి. లాక్కోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో లోతైన అధ్యయనం చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత రైతులు ప్రజల దగ్గర అర్జీలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.

## కేశవరం గ్రామంలో రెవెన్యూ సదస్సులు
# ఎందుకు ఇంత సీరియస్‌గా తీసుకున్నారు

**కోట, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలు మేరకు రెవెన్యూ సదస్సులు జరుగుతున్నాయి. అందులో బాగంగా మండలంలోని కేశవరం గ్రామంలో రెవెన్యూ సదస్సులు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ మధులత మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు కార్యక్రమం ద్వారా ఎన్ని లాభాలు ఉంటాయో వాటిపై వివరించారు. ఈ కార్యక్రమం లో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ కేశవరం గ్రామాల్లో 341 ఎకరాలు ఆకిపై చేసినట్లుగా కేశవరం గ్రామస్తులకు తెలిపారు ఈ 341 ఎకరాలకు సంబంధించిన పూర్తి డీటెయిల్స్ మొత్తం సబ్ కలెక్టర్కు తాసిల్దార్ కు ఆర్ఐకు చేరుస్తామని తెలిపారు. కేశవరం





గ్రామంలో ఉన్నటువంటి ఎస్టి కులానికి సంబంధించిన భూముల మొత్తం బ్యాంకులో తాకట్టు పెట్టుకో ఉన్నారని దీనికి సంబంధించిన ఏ ఒక్కరిని వదలబోమని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగింది. పేదల జోలికి ఎవరైనా వస్తే నేను ఊరుకో బోనని అది నావల్లైనా నేను శిక్షిస్తానని సభాముఖంగా గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు శాసనసభ్యులు సునీల్ కుమార్, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, కోట తాసిల్దార్ జై జై రావు, ఆర్ ఐ మధులత, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చిలుకూరు దసిరామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జగన్మోహన్ రెడ్డి, షేక్ జలీల్, మధు యాదవ్, కోట ఏపీవో అనిలా, రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల్లో గ్రామస్థాయి భూ సమస్యలు పరిష్కారం

**ఓజిలి, మేజర్‌న్యూస్:** రైతులు ఎదుర్కొం టున్న భూసమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో గ్రామస్థాయి భూ సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు అన్నారు. సూళ్ళురుపేట నియోజక వర్గ శాసన సభ్య రాలు నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్ర హ్మణ్యం ఆదేశాల మేరకు ఓజిలి మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో సోమవారం ఓజిలి మండలంలోని కొత్త పేట గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, డిప్యూటీ తాసిల్దార్ మధు రాజు రెవిన్యూ సదస్సుకు వారు ముఖ్య అతిథులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందనిదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ, రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారం కొరకు డిసెంబర్ 6 నుండి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, గ్రామాలలో ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి చేసినతొలి 5 సంతకాలలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం జరిగిందని తద్వారా రీసర్వే, ఫ్రీ హోల్డ్ చేసిన భూముల అవకతవకలపై పరిష్కారం కొరకు రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టడం జరిగింది అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వారసత్వపు ఆస్తిని భాగం పరిష్కారము ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని రెవిన్యూ రికార్డుల్లో పేరు నమోదు చేసుకో వచ్చునని,రెవిన్యూ రికార్డులలో పట్టాదారు పుస్తకంలో పేరు తప్పులు ఉన్న ఎడల సరిచేసుకొనుటకు,పట్టా భూములు సెక్షన్ 22 ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్నచో వాటిని తొలగించుటకు ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్వో దిలిప్ కూమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్. రఫీ, వీఆర్ఏ అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.



# తిరుపతి జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారిగా దయాకర్

**తిరుపతి రూరల్ మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారిగా పి. దయాకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ని మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టరేట్ నందు కలిశారు. ఈయనతో పాటు జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు.





# సీఎంను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**పుత్తూరు, (పిచ్చాటూరు) మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ముఖ్యమంత్రి కుప్పం పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే ఆదిమూలం కుప్పం చేరుకొని నారా చంద్రబాబునాయుడుకి పుష్పగుచ్ఛం అందించి మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఎమ్మెల్యే తో పాటు టిడిపి నాయకులు తదితరులు ఉన్నారు.

## సాయి దత్త కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: పట్టణం లోని సాయిదత్త ప్రమాదలో శివైక్యం చెందారు. సోమవారం వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, పాలసోసైటీ చైర్మన్ మధుసూదన్ రావు, ఉత్తరాజి శరవణ కుమార్, శ్రీవారి సురేష్, కొత్తపాటి శ్రీనివాసుల రెడ్డి, మున్నా రాయల్, ముద్దుమూడి రవి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే భాను



నగరి, మేజర్‌న్యూస్: తాగునీటి సమస్య పరిష్కారం కోసం బోరు వేయించాలని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌కి విజ్ఞప్తి చేసిన నగరి మున్సిపాలిటీ ఏకాంబర కుప్పం - ప్రకాష్ నగర్ ప్రజలు. ప్రకాష్ నగర్ వాసుల విజ్ఞప్తి మేరకు రూ.4.50 లక్షల తుడా నిధులు మం జూరు చేసిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్. సోమవారం బోర్ డ్రిల్లింగ్ జరిపారు. ఇందులో నీరు పుష్కలంగా పడడంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి



గుడిపాల, మేజర్‌న్యూస్: సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కమ్మ తిమ్మయ్య పల్లి ప్రజలకు డాక్టర్ రష్మిత సూచించారు. సోమ వారం కమ్మ తిమ్మయ్యపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ రష్మిత ఆధ్వర్యంలో గ్రామస్థులకు ఉచితచికిత్స అందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్ర మం ఉచిత వైద్య కార్యక్రమం. ఈ కార్యక్ర మం ద్వారా ప్రతి గ్రామానికి ప్రతి గడప గడపకు వైద్యుల పర్యవేక్షణలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిని వైద్య పరీక్షలు అందించడం జరుగుతుందని డాక్టర్ రష్మిత తెలిపారు . శరీరంలో ఎటువంటి జబ్బు సంభవిస్తే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరీక్షలు చేయించుకోవాలని రోగులకు సూచిం చారు. చైనాలో కొత్తగా వైరస్‌పై ఎవరు ఆందోళన చెందవద్దని గ్రామ ప్రజలకు సూచించారు. బిపి, షుగర్,థైరాయిడ్, వంటి రోగులకు పరీక్షలు నిర్వహించి వైద్యుల సలహాల ద్వారా, మందులు సక్రమంగా వాడితే వాటినిజయించవచ్చని డాక్టర్ తెలిపారు. నడవలేని పరిస్థితిలో తమ ఇంటి వద్దనే వైద్యం అందించడం జరుగుతుందని డాక్టర్ రష్మిత తెలిపారు. కమ్మ తిమ్మయ్య పల్లి గ్రామంలో ఓపి ద్వారా 70 మంది వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రష్మిత, సరిత, శివగామి, కిరణ్ కుమారి, 104 సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు



పెళ్లకూరు, మేజర్‌న్యూస్: మండలంలోని చిల్లకూరు గ్రామంలో మేత భూముల ఆక్రమణలపై రెండు నెలల కిందట గ్రీవెన్స్ లో తిరుపతి జిల్లా కలెక్టరేట్ లో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని సోమవారం సర్పంచ్ పగడాల హరిబాబురెడ్డి, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించకపోవడం వల్ల ప్రస్తుతం మేత భూముల్లో వరి నాట్లు వేసి సాగు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో సుమారు 500 కుటుంబాలకు పైగా పాడు రైతులు నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ కావడంతో పొలాల్లో వరి సాగు చేపట్టడం వల్ల పశువులకు పశుగ్రాసం కరువైంది. గ్రామంలో ఉన్న మేత భూములు పూర్తిగా ఆక్రములకు గురి కావడం వల్ల పాడి రైతులు పశువులను మేపుకోవడం కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారు. మేత భూముల ఆక్రమణ విషయమై అధికారులు స్పందించకపోవడం వల్ల ఆక్రమణదారులు వరి నాట్లు కూడా పూర్తి చేసుకున్నారు. మేత భూముల ఆక్రమణ విషయమై ఫిర్యాదు చేసిన పంచాయతీ, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం వల్ల ఆక్రమణదారులకు హద్దే లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో ఉన్న మేత భూములను పూర్తిస్థాయిలో సర్వే చేపట్టి హద్దులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకుంటే మేత భూముల సమస్యపై న్యాయస్థానాలను ఆశ్రయించేందుకు గ్రామస్తుల సిద్ధమవుతున్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి

పెనుమూరు, మేజర్‌న్యూస్: ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల పోలీసులు కథను మేరకు వివరాలు ఉన్నాయి. మండలంలోని జెట్టిగుండ్ల పల్లి గ్రామానికి చెందిన రఘుపతి నాయుడు కుమారుడు దామోదరం నాయుడు (40) తన సొంత పొలాలలో దుక్కులు దున్నుతుండగా ప్రమాదవశాత్తు పొలాల మధ్యలో నుండి గెనుముపై ఎక్కిన ట్రాక్టర్ తిరగబడడంతో కిందపడిన దామోదరం నాయుడుపై ఇంజన్ పూర్తిగా పడిపోవడంతో ఊపిరాడిక దామోదరం నాయుడు అక్కడిక్కక్కడే మృతి చెందాడు. స్థానికులు, కుటుంబీకులకు పోలీసులు సమాచారం అందించారు. దీంతో పెనుమూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.



# ఈఎస్ఐ హాస్పిటల్ సూపరింటెండెంట్‌కు అభినందనలు



తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్ న్యూస్: స్థానిక ఈ.ఎస్.ఐ హాస్పిటల్ 50 పడకల నుండి 100 పడకలు చేసిన సందర్భంగా సోమవారం బాలాజీ నర్సింగ్ కాలేజ్ అధినేత డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ఆ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్యామ్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛంతో అభినందించారు.అలాగే నూతన సంవత్సర శు భాకాంక్షలతో పాటు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ డాక్టర్ శ్యాం బాబు నిబద్ధత కలిగిన కార్యదీక్ష కలిగిన వైద్యుడు, అడ్మినిస్ట్రేటర్ అని వీరి ఆధ్వర్యంలో ఈ.ఎస్.ఐ ఆసుపత్రి ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. డాక్టర్ శ్యాం బాబు మాట్లాడుతూ..దాదాపు 6 లక్షల మంది కార్మికులు కలిగిన ఈఎస్ఐ హాస్పిటల్ పరిధిలో వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దడం కార్మికులకి ఎంతో అవసరమని,24 గంటలు ఇక్కడ వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం 191 పోస్టులు త్వరలోనే భర్తీ చేయనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జెస్సి గ్రేస్, విజయ కుమారి, బి.విజయన్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులను రిమాండ్‌కు పంపడం దుర్మార్గం

పెద్దపంజాణి, మేజర్ న్యూస్: అగ్ర వర్ణాల చేతుల్లో దెబ్బలు తిని చికిత్స పొందుతున్న దళితులను రిమాండ్ కు పంపడాన్ని పలమనేరు జాతీయ మానవ హక్కులు,అవినీతి నిర్మూలన సంస్థ, మాల మహానాడు,జై భీమ్ సంఘం, బిల్డింగ్ అసోసియేషన్ నాయకులు సోమ వారం తీవ్రంగా ఖండించారు. పెద్దపంజాణి మండలం కేంద్రంలో సోమవారం తిప్పన్న అధ్యక్షతన నగరి నియోజకవర్గం తడుకుపేటలో దళితులపై అగ్రవర్ణాలవారు చేసిన దాడికి నిరసనగా రౌండ్ టేబుల్



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి.మునిరత్నం, పార్థసారథి, మాల మహానాడు మండల నాయకుడు తిప్పన్న మాట్లాడుతూ అగ్ర కులస్తుల చేతుల్లో గా యాల పాలైన దళితులను అరెస్ట్ చేసినప్పుడు దళితులపై దాడి చేసి గాయపరిచిన అగ్రకులస్తులను పోలీసులు ఎందుకు అరెస్టు చే యలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. అమరనారాయణ, టి. మునిరత్నం మాట్లాడుతూ ఈ విషయమై పోలీస్ అధికారులు నిష్ప క్షపాతంగా దర్యాప్తు చేసి దళితులపై దాడి చేసిన అగ్ర కులస్తులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఇటు వంటి అనాగరికమైన చర్యను స్థానిక ఎమ్మెల్యేతో పాటు దళిత ఎమ్మె ల్యేలు, అధికారంలో కొనసాగుతున్న దళిత నాయకులు ముసుగులు ఇకనైనా తొలగించి ఈ చర్యను బహిరంగంగా ఖండించి నిజాయితీ నిరూపించుకోవాలన్నారు. కార్యక్రమంలో సాంబశివ, ఆనంద, చంద్ర మౌళి, సుబ్రహ్మణ్యం, రెడ్డప్ప, చంద్ర, మునిరాజ్ పాల్గొన్నారు.

## తులసమ్మగుడిలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

పెద్దపంజాణి, మేజర్ న్యూస్: మండలంలోని తులసమ్మ గుడి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను రేపటి తరాలకు అందించడానికి విద్యార్థులు ఈ ముందస్తు వేడుకలు ఎంతగానో ఉపయోగంగా ఉంటాయని పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్ పర్సన్ మాధవి తెలిపారు. విద్యార్థులకు తెలుగు పండుగుల విశిష్టతను తెలుసుకోవడానికి ఈ దస్తు సంక్రాంతి వేడుకలు ఎంతగానో ఉపయోగంగా ఉన్నాయని ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్ పేర్కొన్నారు. ఈ ముందస్తు సంక్రాంతి వేడుకలలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల చేత రంగవల్లులు, భోగి మంటలు వేయించారు. విద్యార్థులు హరిదాసుల వేషధారణలో అలరించారు. అనంతరం పాఠశాలకు నూతనంగా ఎన్నికైన తల్లిదండ్రుల కమిటీ సభ్యులకు ప్రధానోపాధ్యాయులు మరియు చైర్మన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రషీద్ అహ్మద్, సురేంద్ర,తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సైన్స్, మ్యాథ్స్ లో ఉత్తీర్ణత శాతం పెంచడానికి స్టెమ్ ల్యాబ్స్ ఏర్పాటు



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: బ్రాడ్ కామ్ వారి ఆర్థిక సహాయంతో క్రై సంస్థ బెంగళూరు, ప్రగతి సంస్థ తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పేడు మండలం పల్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో స్టెమ్ ల్యాబ్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. పిల్లలలో సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ పట్ల ఆసక్తి పెంచడమే లక్ష్యంగా వీటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ మాట్లాడుతూ ఏర్పేడు. శ్రీకాళహస్తి మండలాలలో గ్రామీణ ప్రాంతాలలో ఎస్సీ. ఎస్టీ జనాభా అధికంగా ఉంది. ఈ పిల్లలు విద్యలో వెనకబడి ఉన్నారు. వీరిలో విద్య పట్ల ఆసక్తి పెంచడం కోసం ఒక్కొక్క స్కూల్ కి 7 లక్షలు రూపాయలు విలువ చేసే స్టెమ్ సెంటర్లను ఏర్పాటు చేయడమైనది. ఇందులో మోడల్స్ 100. బ్యాక్ డ్రాప్స్ 100. సైడ్ స్లాబ్స్ 16. డెకొరేటివ్ ఫ్లెక్సిస్ 4. ఎలక్ట్రికల్ పాయింట్స్ 5. స్టిక్కర్స్ ఒక సెట్టు. సైంటిస్ట్ ఫ్లెక్సీస్ 10, నేమ్ ప్లేట్ 1. 3డి ప్రింటర్ , ఫిలమెంట్ 1. 3డి పెన్ 1. వి ఆర్ సెట్ 1. రోబోట్స సెన్సార్ క్లయర్కెట్స్ 10 ఇవ్వడం జరిగింది. వీటిని ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతాలలో ఉత్తీర్ణత శాతం పెరిగి డ్రాప్ అవుట్లు, బాల కార్మికులు మరియు బాల్యవివాహాలు తగ్గుతాయని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పల్లం హెడ్ మాస్టర్ తీగల ఆనంద్ పల్లం, ముచ్చివోలు సైన్స్, మ్యాథ్స్ ఉపాధ్యాయులకు స్మార్ట్ సర్క్యూట్స్ ఇన్నోవేషన్ కోఆర్డినేటర్ సౌరభ్ కౌశల్ శిక్షణ ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ సిబ్బంది శిరీష, ప్రభాకర్ పాల్గొనడం జరిగింది.

## మాజీ కౌన్సిలర్ రవీంద్రబాబుకు మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి పరామర్శ

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ మున్సిపల్ కౌన్సిలర్. తెలుగుదేశం నేత రవీంద్ర బాబు. లెనిన్ బాబు సతీమణి శ్రీదేవి ఇటీవల శివైక్యం చెందడం జరిగింది. శ్రీరామ్ నగర్ కాలనీలోని వారి నివాసంకు వెళ్లి ఆమె భర్త లేలిన్ బాబు. కుటుంబ సభ్యులను శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, పాల సోసైటీ చైర్మన్ మధుసూదన్ రావు. ఉత్తరాజి శరవణ కుమార్. శ్రీవారి సురేష్, కొత్తపాటి శ్రీనివాసుల రెడ్డి. మున్నా రాయల్, ముద్దుమూడి రవి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థినికి ప్రోత్సాహక బహుమతి ప్రదానం

**యాదమరి, మేజర్‌న్యూస్:** యాదమరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం 10వ తరగతి విద్యనభ్యసించి పబ్లిక్ పరీక్షలలో మండల స్థాయిలో 600 మార్కులకు గాను 582 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన పి నందిని అనే విద్యార్థినికి పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న జి కృష్ణారెడ్డి వారి తల్లి దండ్రులైన గురువారెడ్డి, రాజమ్మల జ్ఞాపకార్థం ప్రోత్సాహక బహుమతి అందజేయడమైనది. గత మూడు సంవత్సరాలుగా కృష్ణారెడ్డి పాఠశాల స్థాయిలో పబ్లిక్ పరీక్షలలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నారు. గత విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన నందినికి ఉపాధ్యాయులు 20వేల రూపాయలు నగదు మరియు ఒక జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందిని తల్లిదండ్రులైన శివరాణి, దశరథన్ లకు విద్యార్థిని చే పాద పూజ చేయించడం జరిగింది. బహుమతి పొందిన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరి రాజా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సంవత్సరం పదో తరగతి పబ్లిక్ పరీక్షకు పోయే విద్యార్థులు స్ఫూర్తి పొంది ఇదేవిధంగా జిల్లా స్థాయిలో రాణించాలని ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.



## ప్రత్యేక అలంకరణలోశ్రీకొండ మల్లీ శ్వర స్వామి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి అభిషేక పూజలు చేశారు. సోమవారం శ్రీ కొండమల్లీ శ్వర స్వామినిప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వాహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.



## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో పి ఆర్ టి యు 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను మండల విద్యాశాఖ అధికారులు విజయకుమార్, మనోజ్ కుమార్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎం.ఈ.ఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన ,ఉత్తమ బోధన ద్వారా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలన్నారు. పి .ఆర్ .టి .యు రాష్ట్ర కార్యదర్శి జోగి గురుమూర్తి మాట్లాడుతూ పి ఆర్ టి యు సంఘం ఉపాధ్యాయుల హక్కులు, బాధ్యతలు రెండు కళ్ళులా ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షురాలు ముని లక్ష్మి, ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం జిల్లా నాయకులు దామోదరం, కళ్యాణ్ కుమార్‌లు పాల్గొన్నారు.



## ఎం సి వి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్‌కు ఘన సన్మానం

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎంసివి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్‌కు సోమవారం ఘన సన్మానం చేశారుభారత్ వర్చువల్ యూనివర్సిటీ ఫర్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ బెంగళూర్ అండర్ నీతి ఆయోగ్ రిజిస్టర్డ్ ఇన్‌యుఎన్ ఎ,జెనివా వారిచె మన పుంగునూరు పట్టణంలో గత 20సంవత్సరాల నుండి విద్యా వ్యవస్థలో చేస్తున్న సేవలను గుర్తించి 14-12-2024 న బెంగళూర్ నందు అరుదైన గౌరవ డాక్టరేట్ మరియు లైఫ్‌టైమ్ అచీవ్మెంట్ అవార్డ్ ను ప్రదానం చేసిన సందర్భంగా సంకల్ప సొసైటీ ప్రెసిడెంట్ ఎం రాజా, సభ్యులు, ఏపీజె అబ్దుల్ కలాం హెల్త్, ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అయూబ్ ఖాన్, అభినందనలు తెలియజేసి సాలువ కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతు క్షేత్రాన్ని పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారిణి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్‌కేవిబి పేటలో ఉన్న రైతు క్షేత్రాన్ని వ్యవసాయ శాఖ అధికారిని హేమలత సోమవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతు క్షేత్రంలో ప్రభుత్వం అందిస్తున్న సేవలు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. మామిడిలో పోతనుంచి కోత వరకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలకు వివరించారు. డ్రమ్స్ పీటర్ వరి సాగు ఎకరాకు 12 నుంచి 15 కిలోల విత్తనాలు అవసరమని ముక్కు పగిలిన విత్తనం పొడి పొడిగా ఉన్నప్పుడు డ్రమ్స్ పేటలో వేసి విత్తు కొనాలి. వరి పొలాన్ని బాగా దుమ్ముచేసి ఎగుడు దిగుడు లేకుండా బాగా చదువుకోవాలి, పెద్ద కయ్యలను, చిన్న పెడలుగా చేసుకొని పొలం చుట్టూ మురుగు కాలువ ఏర్పాటు చేసుకుంటే ఎక్కువ వర్షం వచ్చినప్పుడు అధిక నీరు బయటకు పంపడానికి వీలుంటుంది అన్నారు. అనంతరం కార్యాలయంలో రికార్డులు పరిశీలించి సంతృప్తి ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



## పోటీ ప్రపంచంలో కృత్రిమ మేధస్సు అవసరం

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** నేటి పోటీ ప్రపంచంలో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తుందని ఆచార్య బి అప్పారావు తెలిపారు. సోమవారం చిత్తూరు నగరం లోని స్థానిక ఎన్ పి ఎస్ సావిత్రమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్, సావిత్రమ్మ కళాశాల యాజమాన్యం అధ్యాపక బృందం సంయుక్తంగా "కృత్రిమ మేధస్సు" అనే అంశం పై సోమ మంగళ వారాలు రెండు రోజుల జాతీయ సదస్సును ప్రారంభించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆచార్య బి అప్పారావు, విశ్రాంత ప్రిన్సిపల్, ఆంధ్ర విశ్వవిద్యాలయం విశాఖపట్నం వారు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు అనే పదం మొదటిసారి 1950 లలో రూపొందించబడిందని, ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ 2025వ సంవత్సరంలో కృత్రిమ మేధస్సు సంవత్సరంగా భారతదేశన్ని ప్రపంచంలోనే ఉన్నత స్థానంలో నిలబెడుతుందని అన్నారు. అనంతరం డాక్టర్ పి హృషికేశవరావు దూర విద్య విభాగము ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం వారు మాట్లాడుతూ నేడు భారతదేశం ప్రపంచానికే కృత్రిమ మేధస్సులో పోటీ సార్వత్రిక విషయమని, ఈ కృత్రిమ మేధస్సు విద్య వైద్య సాంకేతిక పారిశ్రామిక రంగాలలో ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. డాక్టర్ ఎన్ ఏ డి పాల్ విశ్రాంత ఆచార్యులు, డైరెక్టర్ మానవ వనరుల శాఖ ఏ ఊరు విశాఖపట్నం మాట్లాడుతూ మానవుడు తన మేధస్సుతో మనుషుల పని చేసే యంత్రాన్ని తయారు చేస్తున్నారని, ఈ కృత్రిమ మేధస్సు ఒక జీవిని పోలిన మరొక జీవిని తయారు చేస్తోందని అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే మనోహర్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో కృత్రిమ మేధస్సు పై జాతీయ సదస్సును నిర్వహిస్తున్న కళాశాల కామర్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకురాలు కోఆర్డినేటర్ డాక్టర్ అభినందించారు. నేటి అవసరాలకు అనుగుణంగా కృత్రిమ మేధస్సుకు భవిష్యత్తులో ఎక్కువ ప్రాధాన్యత ఉన్నందున విద్యార్థులకు ఇది గొప్ప అవకాశం అని అన్నారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ ఎం నరేంద్ర మాట్లాడుతూ నేడు అత్యంత ప్రజాదరణ కలిగే ఉందని మానవాది జీవులలో ఉండే సహజ మేధస్సు కంటే ఈ కృత్రిమ వేదస్సు విభిన్నమైనదని దీని ద్వారా ఎన్నో విషయాలను క్షణాలలో తెలుసుకునే అవకాశం ఉందని అన్నారు. తదనంతరం సదస్సు సంచాలకులు డాక్టర్ టి వినీల మాట్లాడుతూ డిగ్రీ స్థాయిలో విద్యార్థులు ఎక్కువ శాతం బీకాం కంప్యూటర్స్ బిఎస్సి కంప్యూటర్ సైన్స్ లనే ఐచ్ఛికాంశాలుగా తీసుకుంటున్నారని ఈ సదస్సు ద్వారా కృత్రిమ మేధస్సుపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ఈ సదస్సు ఉద్దేశ్యమని అన్నారు. కీలకోపన్యాసకులు డైరెక్టర్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ చెన్నై కుమారి బొబ్బిలి సౌజన్య మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు కు సంబంధించిన యాప్ల పరిశ్రమలు తదితర రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చాయని మన చేతి లోని మొబైల్ ఒక కృత్రిమ మేధస్సును మన అరచేతిలో చూపిస్తుందని అన్నారు. మొబైల్ లో ఉన్న గూగుల్ ద్వారా చాట్ జిపిటి, మెటా ఏఐ మొదలైన యాప్ల ద్వారా మనం అతి తక్కువ సమయంలో కొన్ని వందల పేజీల డేటాలను డౌన్లోడ్ చేసుకోగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## బండారుపల్లి గ్రామంలో ఉపాధిహామీ కూలి మృతికి సంతాపం

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలి ఒకరు మృతి చెందడంతో తోటి కూలీలు ఆమె మృతికి సంతాపం తెలిపారు. వివరాల్లోకి వెళితే ఏర్పేడు మండలం బండారుపల్లికి చెందిన నల్లదమ్మి బత్తిరెడ్డి సతీమణి అమ్ములు ఉపాధి హామీ కూలీకి వచ్చేవారు. గత రెండు రోజులు కిందట గుండె వద్ద సమస్యతో చెన్నైలో జనరల్ ఆసుపత్రిలో చేరి ఆదివారం మధ్యాహ్నం మృతి చెందారు. సోమవారం నాడు బండారుపల్లి లో ఆమెకు అంత్యక్రియలు జరిగాయి. సోమవారం ఉపాధి హామీ కూలీలు పని వద్ద అమ్ములు ఆత్మకు భగవంతుడు శాంతిని చేకూర్చాలని మౌనం పాటిస్తూ ఆమె మృతికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె మృతికి రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి, గ్రామపంచాయతీ పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్, మాజీ సర్పంచ్ శివ శంకర్ రెడ్డి, గ్రామస్తులు శంకర్ రెడ్డి బత్తిరెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ రెడ్డి మేట్లు ఉమామహేశ్వరి,మునెమ్మ ఇతర ఉపాధి కూలీలు అమ్ములు మృతికి సంతాపం తెలిపారు.



## కిషోర్ వికాసం పై మండల స్థాయి శిక్షణ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** కౌమార బాలికలకు అవగాహనపై మండల స్థాయిలోని వార్డు సభ్యులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం సోమవారం ఎంపిడిఓ కార్యాలయంలో జరిగింది. ఈకార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్స్ మహిళ సంరక్షకులు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలకు ఐసిడిఎస్ సిడిపిఓ ప్రతిభ, ఏసిడిపిఓ అంగన్వాడి సూపర్వైజర్ వి రేవతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీడీవో ఇందిర మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టుట, లైంగిక వేదిక నుండి రక్షణకు, చదువులు పరిశుభ్రత జీవన నైపుణ్యాలను గురించి వివరించారు. రక్తహీనత సంపూర్ణ ఆహారం ఆరోగ్యం లింగ వివక్షత గురించి వివరించారు, ఆత్మ రక్షణ పిల్లల హక్కులు, నాణ్యమైన విద్య వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసీడీపీవో. జ్యోతి. హెల్త్ సూపర్వైజర్. సువర్ణమ్మ. సీడీపీవో.ప్రదీపలు పాల్గొన్నారు.



## మారుమూల గ్రామాల్లో హిందూ ధర్మ ప్రచార రథం

**ఐరాల, మేజర్‌న్యూస్:** పవిత్ర పుణ్య క్షేత్రం మైన కాణిపాకం స్వామివారి దేవస్థానం దేవదాయ ధర్మదాయ శాఖ ఆంధ్రప్రదేశ్ వారి సూచనల మేరకు హిందూ ధర్మ ప్రచారం నిమిత్తం స్వామివారి ప్రచార రథం సోమవారం ఉదయం నుంచి చిత్తూరు జిల్లాలోని వివిధ మారుమూల గ్రామాలు, వెనుకబడిన తరగతుల వాడలలో ధర్మ ప్రచారానికి, స్వామివారి కల్యాణోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది, కావున స్వామి వారి దేవస్థానం నుండి బయలుదేరినది, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరిండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ నాయుడు, అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

## కిశోర వికాసం తోనే మనోవికాసం

**పుత్తూరు, (పిచ్చాటూరు) మేజర్‌న్యూస్:** కిశోరీ వికాసంతో యువతుల్లో మనోవికాసం పెంపొందుతుందని తద్వారా బంగారు భవిష్యత్తు లభిస్తుందని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ మీటింగ్ హాల్ నందు కిషోరి వికాసం కార్యక్రమంపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్సై మాట్లాడుతూ బాలికలకు విద్య ఆరోగ్యం ఆర్థిక స్వావలంబన మెరుగుపరచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. యువతుల్లో ఆత్మరక్షణ పెంపొందించాలంటే డిజిటల్ భద్రత సైబర్ క్రైమ్ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బాలికలు అన్ని రంగాల్లో ఎదగడానికి అవసరమైన అవకాశాలు పెద్దలుగా మనం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ శోభారాణి, ఎంపీడీవో మహమ్మద్ రఫీ, డాక్టర్ హమీద్, ఎంఈఓ హేమమాలిని సూపర్వైజర్ మారెమ్మ అంగన్ వాడి కార్యకర్తలు, పోలీసులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రానికి ముఖ్యమంత్రినైనా.. కుప్పానికి ఎమ్మెల్యేనే




**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అయినా కుప్పానికి ఎమ్మెల్యేనే అని, 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరించిన కుప్పం ప్రజల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకులు కక్షపూరితంగా కుప్పం అభివృద్ధిని అడ్డుకున్నారని, టీడీపీ కార్యకర్తలను ఇబ్బందులపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై కుప్పం అభివృద్ధి అన్‌స్టాపబుల్ అని, అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకే స్వర్ణకుప్పం విజన్-2029 నిర్దేశించుకున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. కుప్పంలోని ద్రవిడ యూనివర్సిటీలో స్వర్ణ కుప్పం విజన్ 2029 డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఆవిష్కరించారు. ఐదేళ్లలో కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి వివరించారు.

**కుప్పంలో అభివృద్ధి పరుగులు...** 2024 ఎన్నికల తర్వాత నేను 2వ సారి కుప్పం వచ్చాను. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేసి దానికి స్పెషల్ ఆఫీసర్‌గా యువ ఐఏఎస్‌కు బాధ్యతలు అప్పగించా. కుప్పంలో దాదాపు 65వేల కుటుంబాల వరకూ ఉన్నాయి. ప్రతి కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకున్నాము. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేస్తాం. కుప్పం నియోజకవర్గంలో పేదరికం లేకుండా ఉండేందుకు ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా పైకి తీసుకొస్తాం. పెద్ద ఎత్తున పరిశ్రమలు స్థాపించి 15వేల ఉద్యోగాల కల్పన,100 శాతం సోలరైజేషన్, రహదారుల నిర్మాణం, జనాభా పెరుగుదలకు ప్రోత్సాహకాలు, నైపుణ్య శిక్షణా కేంద్రాల ఏర్పాటు, కార్గోఎయిర్ పోర్టు పూర్తిచేయడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం, 100శాతం మరుగుదొడ్ల నిర్మాణం, అర్హులకు పెన్షన్లు, దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు పంపిణీ, సూపర్ స్పెషాలిటీ ఏరియా ఆస్పత్రి నిర్మాణం, జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ సురక్షిత నీరు, ఎలక్ట్రికల్ సైకిళ్లు పంపిణీ, డ్వాక్రా మహిళలకు ప్రోత్సాహకాలు అందించి కుప్పం నియోజకవర్గాన్ని మోడ్రన్, టూరిజం హబ్‌గా తయారు చేయడం వంటి నిర్దిష్ట ప్రణాళికతో స్వర్ణకుప్పం విజన్-2029 రూపొందించామని అన్నారు.

**ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం**

గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంస పాలన జరిగింది. వ్యవస్థలను భ్రష్టుపట్టించారు. ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు. ఎవరినీ స్వేచ్ఛగా మాట్లాడనివ్వలేదు. ప్రజలను అణిచివేశారు. వారికి మంచి చేయాలనే ఆలోచన లేదు. రాష్ట్రం మళ్లీ అభి వృద్ధి బాట పట్టాలంటే వైసీపీని ఓడించాలని నేనూ, నరేంద్రమోదీ, పవన్ కల్యాణ్ ఇచ్చిన పిలుపుకు మీరు స్పందించి బ్రహ్మరథం పట్టారు. నేను సుదీర్ఘ కాలం ముఖ్యమంత్రిగా పనిచేశాను. పదేళ్లు ప్రతిపక్ష నేతగా పనిచేశాను. రాజకీయాలంటే ఆషామాషీగా తీసుకోకుండా పబ్లిక్ పాలసీ తీసుకొస్తే చరిత్ర తిరగరాయొచ్చని భావించాను. అదే అమలు చేసి అద్భుత ఫలితాలు సాధించాను. ఒక సమర్థ నాయకుడు ఉంటే ఏదైనా సాధ్యమని నిరూపించిన పార్టీ తెలుగు దేశమే.



ద్రవిడ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్‌దే. దురదృష్టవశాత్తు దేవాలయం లాంటి యూని వర్సిటీలను కూడా రాజకీయ పునరావాస కేంద్రాలుగా వైసీపీ వాడుకుంది. వర్సిటీ అభి వృద్ధికి ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటాము.

**ఉద్యోగ, ఉపాధి కల్పనే లక్ష్యం...** నేను నాడు విజన్-2020 అని నినాదం ఇస్తే కొంతమంది హేళన చేశారు. 1995లో నేను సీఎంగా ఉన్నప్పుడు సైబరాబాద్ ప్రాంతమంతా రాళ్లు, రప్పలు. అక్కడ ఐటీని అభివృద్ధి చేసేందుకు హై టెక్ సిటీ నిర్మించాను. ప్రపంచంలోనే ఐటీ సిటీగా హైదరాబాద్ తయారవుతుందని ఆనాడే చెప్పాను. నాడు టీడీపీ హయాంలో వేసిన పునాది కారణంగా తలసరి ఆదాయంలో నేడు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. కష్ట పడి పనిచేస్తే సాధించలేనిదేమీ లేదు. మనమంతా సమిష్టిగా పనిచేస్తే అద్భుతా లు సృష్టించవచ్చు. మహాత్ము డు స్వాతంత్ర్యం సాధించారు. పేద కుటుంబంలో పుట్టిన అంబేద్కర్ రాజ్యాంగం రాశారు. మన తెలుగుబిడ్డ పీవీ. నరసింహారావు ప్రధానిగా దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. మహనీయులను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్తాము. రాష్ట్రంలో నీటి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాము. జూన్‌లోగా హంద్రినీవా జలాలను పాలారు వాగుకు తీసుకొస్తా. ఈ వాగుపై చెక్ డ్యామ్ కూడా నిర్మిస్తా. నీటి భద్రత, కరవు నివారణ కోసం గోదావరి నీళ్లను బనకచర్లకు తీసుకెళ్లేందుకు ప్రణాళిక రూపొందించాం. టెక్నాలజీ సాయంతో వ్యవసాయం లాభసాటిగా మార్చడంతో పాటు ఖర్చు తగ్గించే విధానాలపై దృష్టి పెట్టాను. స్వచ్ఛాంధ్రప్రదేశ్ నినాదాన్ని ప్రజల్లోకి ఉధృతంగా తీసుకెళ్తున్నాము. భవిష్యత్ లో డీప్ టెక్నాలజీ దే హవా. వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చి 150 సేవలు అందించబోతున్నాము. దక్షిణ భారతదేశంలో సంవత్సరాల తరబడి జనాభా పెరుగుదల రేటు క్షీణించడం ఆందోళన కలిగిస్తోంది. ఏపీ జనాభా గ్రోత్ రేట్ 1.5%, దక్షణ కొరియా 5%గా ఉంది. దీనిపై ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం ద్రవిడ యూనివర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానమిచ్చి కుప్పం అభివృద్ధికి తీసుకుంటున్న ప్రణాళికలను వివరించారు.



# కుప్పంలో ప్రతి ఇంటికి పూర్తి రాయితీతో సోలార్



(మొదటిపేజీ తరువాయి)

వాడితే రూ. 200 నుంచి 300 బిల్లు కడుతున్నారు. మన ఇంటిపైనే కరెంటు ఉత్పత్తి చేసుకోగలిగితే 60 యూనిట్లు వాడుకుని మిగిలిన 140 యూనిట్లు గ్రిడ్ కు ఇవ్వొచ్చు. నాలుగైదు ఏళ్లు మీరు ఉత్పత్తి చేసిన కరెంటును గ్రిడ్ కు ఇస్తే మీరు వాడుకున్న కరెంటు ఉచితంతో పాటు, ఐదేళ్ల తర్వాత ఆ ప్యానెళ్లు మీ సొంతమవుతాయి. పైగా మీకు ఏడాదికి రూ.5 వేల వరకూ ఆదాయం వస్తుంది. ఖర్చు లేకుండా ప్యానెల్స్ పెట్టడంతో పాటు నిర్వహణ బాధ్యతలు కూడా డిపార్ట్‌మెంట్ తీసుకుంటుంది. సోలార్‌తో విద్యుత్ ఉత్పత్తి వల్ల ఇళ్లకు, వ్యవసాయానికి ఉచితంగా కరెంటు ఇవ్వొచ్చు.

**కాలుష్య కోరల్లో చిక్కుకున్నాం...** క్యాన్సర్ వంటి వాటికి కాలుష్యమే కారణం. మనం తినే తిండి, పీల్చే గాలి మొత్తం కాలుష్యమే.ఎరువులతో పండించిన పంట తిని మనం రోగాలబారిన పడుతున్నాము. పొల్యూషన్ లేకపోతే 100 ఏళ్లు జీవించవచ్చు.. ఇళ్ల చుట్టూ చెత్తాచెదారం వేయడంతో రోగాల బారిన పడుతున్నాము. చెట్లను పెంచాలి. ఆ గాలి పీల్చితే మీ ఆరోగ్యం బాగుంటుంది. మన కుప్పం నియోజకవర్గంలో కొన్ని చోట్ల 1200 అడుగుల లోపల నీరు ఉంది. వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చాల్సిన అవసరం ఉంది. ఈ ఏడాది జూన్ నాటికి హంద్రినీవా పూర్తి చేసి కృష్ణా జలాలు కుప్పం నియోజక వర్గానికి తీసుకొస్తాము. రాబోయే కాలంలో కుప్పం మొత్తం ఎలక్ట్రికల్ సైకిల్స్ రాబోతున్నాయి. కుప్పం నియోజకవర్గంలో పెట్రోల్ బంకుల మాదిరి చార్జింగ్ స్టేషన్లు పెడతాం.

**ఐదేళ్లలో కుప్పంలో అరాచకం సృష్టించారు**

ప్రశాంతతకు మారుపేరైన కుప్పం నియోజకవర్గంలో గత ఐదేళ్లలో విధ్వంసాలు సృష్టించి, ప్రజలను ఇబ్బందులపాలు చేశారు. ఇష్టానుసారంగా ఎవరైనా తోకలు జాడిస్తే కట్ చేస్తా. కుప్పం నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతా' అని సీఎం చంద్రబాబు అన్నారు.







జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## బిజెపి నేత బిదూరిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** మండల రాష్ట్ర అధికార మాజీ ప్రతినిధి మారుసాని గోవర్ధన్ రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ పై బిజెపి నేత మాజీ ఎంపీ రమేష్ బిదూరి అనుచిత వ్యాఖ్యలు దీనిపై కార్వేటినగరం పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ మునికృష్ణకు ఫిర్యాదు చేశారు. విహార్‌లో రోడ్డు ను అభివృద్ధి చేసినట్లే కల్కాజి రోడ్డు కూడా ప్రియాంక గాంధీ బుగ్గల మాదిరి నిర్మిస్తానని చెప్పడంపై పోలీసులు తెలియజేశారు.



## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు కీర్తిశేషులు పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ మణిరత్నం జయంతి సందర్భంగా రాస్ వృద్ధాశ్రమం నందు కార్వేటినగరం ఎస్.బి.ఐ మేనేజర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదానం పండ్లు స్వీట్ ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మేనేజర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎస్.బి.ఐ మేనేజర్ డాక్టర్ మునిరత్నం అనేక సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసి యనలేని సేవలు చేసి పద్మశ్రీ అవార్డు పొంది, సేవాతత్వం నిరాడంబర జీవన విధానం కలిగిన మహనీయుడని, కొనియాడారు ఆయన ప్రస్తుతం మన మధ్య లేకపోయిన ప్పటికీ అనేక సేవలు చేసి అనేకమంది పేదవారి హృదయాలలో జీవిస్తున్నారని, రాస్ అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని, ప్రస్తుతం అనేకమంది రాస్ ద్వారా ఉపాధి పొందుతున్నారని, అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు పర్యవేక్షకుడు ప్రకాష్ పాల్గొన్నారు.

## చిరంజీవి మృతదేహానికి నివాళులర్పించిన జనసేన నాయకులు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలం ఎంఎం విలాసం గ్రామ పంచాయతీ., కుమ్మరగుంట. వడ్డిండ్లు గ్రామానికి చెందిన చిరంజీవి అనారోగ్యంతో మృతి చెందడంతో మృతదేహానికి జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ డైరెక్టర్ యుగంధర్ పొన్న నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలుపుకు ఎనలేని కృషి చేశారన్నారు. ఈయన మృతి పట్ల పార్టీకి తీరనిలోటున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి మరియు ఉపాధ్యక్షులు విజయ్, టౌన్ ప్రెసిడెంట్ రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్ మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, నియోజకవర్గ యువజన కార్యదర్శి అన్నామలై, బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేష్ జనసేన పాల్గొన్నారు.



ChandanaBCA 9.48 | Yoshitha BCAAI 9.13 | S DeviSri BBA 9.39 | A Santosh BBA9.04 | N Nagaveni B.Com8.9

## మదర్ తెరిసా విద్యార్థుల ప్రభంజనం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఈ నెల 5వ తేదీ విడుదలైన ఎస్ వి యూనివర్సిటీ ద్వితీయ సెమిస్టర్ ఫలితాలలో ఈ కళాశాల విద్యార్థులు బి సి ఏ నందు ఏ ఎన్ చందన(9.48) ఎం పూజిత(9.4) ఎం హన్సిక( 9.21) ఏ దివ్యశ్రీ(9.13) పి మోషిత(9.13) టి ఉషారాణి(9.03) బీబీఏ నందు ఎస్ దేవి శ్రీ(9.39) కె డింపుల్(9.19) ఏ సంతోష్ కుమార్(9.04) బీకాం నందు ఎన్ నాగవేణి(8.9) టి ఉష(8.86) ఎం తనుజ(8.75) బీఎస్సీ నందు షేక్ అఫీస(8.71) టి గౌతమి(8.56) జి ఎస్ జి పి ఏ సాధించి కళాశాల స్థాయిలో ఆఫర్స్ గా నిలిచారు. బీకాం, బీఎస్సీ, బీసీఏ, బి బి ఏ, మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ నందు 270 డిస్టింక్షన్లో 140 ప్రథమ శ్రేణి నందు ఉత్తీర్ణులైనారని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.మధుసూదనరావు తెలిపారు. ఈ విజయానికి కారకులైన విద్యార్థినీ విద్యార్థులను అధ్యాపకులను కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు, చైర్మన్ సునీల్, అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, విద్యార్థులను అభినందించారు.



GowthamiB.Sc8.56 | S AFIFA B.Sc8.71 | M Thanuja BCom 8.75 | K Dimpal BBA 9.19 | UshaRani BCAAI9.03

### పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు..

## గ్రామీణ ప్రాంతాల్లో మూడుసెంట్లు హామీలు నెరవేర్చాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రజాప్రతినిధులు. అధికారులు ఎన్నికల ముందు అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రకారం పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం. గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రూపాయలు రుణం ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం శ్రీకాళహస్తి ఆర్డిఓ కార్యాలయం వద్ద సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంయుక్తగా నిర్వహించిన ఇళ్ల స్థలాలు సామూహిక అర్జీ సమర్పణ ధర్నాను నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణమే ఎన్నికలు హామీలను నెరవేర్చాలని కోరారు. వ్యవసాయ రంగం చేస్తున్న రైతాంగానికి సాగు భూములు ఇస్తామన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వ మాదిరిగా పాలన చేస్తున్నాడే తప్ప ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో పూర్తిగా వైపల్యం చెందాడని తీవ్రంగా విమర్శించారు. రైతు భరోసా ఊసే లేదని తెలిపారు. మహిళలకు బస్సు సౌకర్యం ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయకపోవడం. కిడ్కో ఇళ్ల బాధితులకు కేటాయించకపోవడం లాంటి అనేక ప్రజా సమస్యలు పరిష్కరించకుండా కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం కూటమి ప్రభుత్వానికి మంచిది కాదని సూచించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలి పనులు చేసుకుని ఇళ్లల్లో ఇద్దరూ ముగ్గురు బిడ్డలు ఉన్న వారికి పెళ్లిళ్లు అయితే వారి నివాసానికి తీవ్ర అంతరాయం కలుగుతున్నదని అందుకోసం తప్పకుండా గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇవ్వాలని దళిత గిరిజన పేదలకు ఐదు లక్షల రూపాయలు రుణం మంజూరు చేసి ప్రభుత్వమే ఇల్లు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.



ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు పని కల్పించడంలో నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారని తక్షణమే ఉపాధి హామీ కూలీలకు కూడా పని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటాలని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ అధికారికి ఇళ్ల స్థలా లు లబ్ధిదారులు సామూహికంగా అర్జీలను సమర్పించారు. ఆర్డిఓ స్పందిస్తూ అర్జీలను పరిశీలించి బాధలు బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రామానాయుడు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జె తులసి రాజన్. సహాయ కార్యదర్శి మించల శివకుమార్. సిపిఐ పట్టణ కార్యదర్శి గోపి. ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు చందు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు చారులత. నాయకులు మణి. మురళి. జనార్ధన్. మునిరాజ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి ప్రేమ... తనవి తీరలేదు : తల్లి మనస్సుకు తెలుసు... బయటకు చెప్పుకోలేదు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మనస్సు. కు తన బిడ్డ చనిపోయిందని ఆవుకి తెలుస్స. బయటకు చెప్పుకోలేందు. లో లోపలే తన బాధను అరుపులతో.. దాన తినకుండా.. నీళ్లు తాగకుండా.. గడ్డి తినకుండా.. తన బాధను ఆ యజమానికి ఈ రూపంలో వ్యక్తం చేస్తుంది. ఆ కుటుంబం అర్థం చేసుకొని ఆ గోమాత బాధను చూసి కన్నీళ్లు కార్చక తప్పడం లేదు... ఈ హృదయ విదారక సంఘటన చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం, మాంబేడు గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఆ గ్రామంలో కమసాని కొనుకొండ రెడ్డి కుటుంబానికి పాడి ఆవులు ఉన్నాయి. తన వ్యవసాయ పొలం దగ్గర వీటికి నివాసం ఏర్పాటు చేశారు. ఇందులో ఒక ఆవు దూడ (9నెలలు) అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందింది. సమయం లేకపోవడంతో ఆ లేగ దూడును పాతి పెట్టే కార్యక్రమం సోమవారం చేశాడు. ఆ యజమాని ఉదయం ఆ షెడ్డు దగ్గరికి వెళ్ళగానే ఒక్కసారిగా ఆ ఆవు అరసి తన బాధను వ్యక్తం చేసింది. ఆవుకు ఉన్న దారం ఇప్పగా ఆ దూడ దగ్గరకు వెళ్లి చుట్టూ తిరిగి మూతి దగ్గర ప్రేమగా తనివి తీర తన నా లిసితో నాకేసింది. ఆ రైతు దారం పట్టి ఎంత లాగినా వెనక్కి రాలేదు. ఆ రైతు కుటుంబం , చుట్టుపక్కల వారు వచ్చి చూసి కన్నీళ్లను కార్చారు. ఆవు హృదయ



విదారకంగా అరుపులు చేస్తూ దూడను వదిలి బయటకు రాలేకపోయింది. ఆ యజమాని ఎంతో బలత్కారంగా లాగి గూటానికి కట్టేశాడు. చుట్టుపక్కల రైతుల సహాయంతో ఆ లేగ ధూడను తన వ్యవసాయ పొలంలో పాతిపెట్టాడు. మూగ జీవులకు కూడా ఎంత ప్రేమ ఉంటుందా... అని చూసినవారు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఒక పూటకి ఆ ఆవు ఆ రైతుకి నాలుగు లీటర్ల పాలు ఇస్తుంది. దూడ చనిపోవడంతో ఇక ఆవు పాలు ఇస్తుందా లేదా అని అనుమానంగా ఉంది.

## జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్‌లో 8న జిల్లాస్థాయిలో రాంగోత్సవాలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకుల వారి ఆదేశాల మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లాస్థాయి రంగోత్సవ్ పోటీలు 2024-25 08.01.2025 వ తేదీ, బుధవారం రోజు జిల్లా విద్యాశిక్షణా సంస్థ, కార్వేటినగరం నందు నిర్వహించబడును, డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ప్రభుత్వ, స్థానిక సంస్థలు, ఎయిడెడ్, ప్రైవేటు యాజమాన్య పాఠశాలలు, కళాశాలలో 6 తరగతి నుండి 12వ తరగతి వరకు చదివే విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనడానికి అర్హులు. జిల్లాస్థాయి రంగోత్సవ్ 2024-25 పోటీలలో 8 విభాగాలలో పోటీలు నిర్వహిస్తారు. ప్రతి విభాగంలోనూ జిల్లాస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన వారికి బహుమతులను అందజేస్తారు. జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన వారు జనవరి నెల చివరి వారంలో రాష్ట్రస్థాయిలో జరిగే రంగోత్సవ్ 2024-25 పోటీలలో పాల్గొనడానికి అర్హత సాధిస్తారు. జిల్లాస్థాయి రంగోత్సవ్ పోటీలో పాల్గొనేవారు ఏదైనా ఒక అంశంలో మాత్రమే పోటీ పడడానికి అర్హులు. పోటీలలో పాల్గొనేవారు ఇందుకోసం అవసరమైన సామగ్రిని తామే ఏర్పాటు చేసుకోవలసి ఉంటుంది. జిల్లా స్థాయి పోటీలో పాల్గొనే వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుంది. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వారికి విజయవాడకు వెళ్లడానికి బస్సు చార్జీలు మరియు అక్కడ భోజనం మరియు వసతి సౌకర్యాలు కల్పించబడును. కావున ఆసక్తి కలిగిన విద్యార్థులు మిగతా వివరాలు మరియు నిబంధనల కొరకు తమ పాఠశాల యాజమాన్యాల ద్వారా శ్రీ వై శ్రీనివాసులు రెడ్డి, లెక్చరర్, జిల్లా విద్యా శిక్షణ సంస్థ, కార్వేటి నగరం, ఫోన్ నెంబర్:9347561448 ను సంప్రదించగలరు.

**రంగోత్సవ్ 2024-25 పోటీలు నిర్వహించు అంశాలు:**

ఆంధ్రప్రదేశ్ పంజాబ్ రాష్ట్రాలపై క్విజ్ పోటీ భారతీయ స్వాతంత్ర పోరాటయోధుల చిత్రాలపై చిత్రలేఖన పోటీ తెలుగు మరియు ఇంగ్లీషులలో అందమైన చేతి వ్రాత పోటీ, రంగోలీ పోటీ, ఆంధ్రప్రదేశ్ మరియు పంజాబ్ జానపద నృత్య పోటీ, భిన్నత్వంలో ఏకత్వంపై డిజిటల్ పోస్టర్ పోటీ, “ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్” అంశంపై నినాదాల రచన పోటీ, రోల్ ప్లే (నాటకీకరణ) పోటీ.